మొక్కలు వాటి ఆర్థిక ప్రాముఖ్యత

1. కాగితం తయారీకి ఉపయోగపడే పదార్థం?

జ. కలప గుజ్జు

2. మొక్కలు అధికంగా తయారుచేసుకుని ఆహారంగా నిల్వచేసిన విత్తనాలు?

జ. గింజలు

3. ట్రిటికమ్ మెనొకోకం, ట్రిటికం డైకోకమ్ అనేవి?

జ. అడవి గోధుమ రకాలు

4. రొట్టెలు తయారుచేసుకునే గోధుమ రకం పేరు?

జ. ట్రిటికం ఎస్టీవం

5. పరిశ్రమలో గోధుమ పిండిని దేని తయారీలో ఉపయోగిస్తారు?

జ. ఆల్కహాల్

6. మనదేశంలో వరిపంటకు ఉపయోగించే రకం?

జ. ఒరైజా సటైవా ఇండికా

7. కాలికో ముద్రణకు ఉపయోగించే పదార్థం?

జ. బియ్యపుపిండి

8. మొక్కజొన్న శాస్త్రీయ నామం?

జ. జియామేస్

9. హంస, ఫల్గున, జయ, రవి అనే పేర్లు వేటిని సూచిస్తాయి?

జ. వరి రకాలు

10. ఆల్కహాల్, ప్లాస్టిక్, రేయాన్, గ్లూకోజ్‌లకు ముడి పదార్థంగా ఉపయోగపడేది?

జ. మొక్కజొన్న

11. జొన్నల శాస్త్రీయనామం?

జ. సోరం వల్గేరి

12. సజ్జల శాస్త్రీయనామం?

జ. పెన్నిసిటం టైఫాయిడం

13. రాగుల శాస్త్రీయనామం?

జ. ఎల్యుసిన్ కొరకోనా

14. వరి శాస్త్రీయనామం?

జ. ఒరైజా సటైవా

15. శాఖాహారులకు కావాల్సిన మాంసకృత్తులను వేటి నుంచి పొందొచ్చు?

జ. పప్పుధాన్యాలు / అపరాలు

16. శరీర పెరుగుదలకు, శరీర నిర్మాణానికి అవసరమైనవి?

జ. మాంసకృతులు

17. సన్‌ఫ్లవర్ ఆయిల్ ఎక్కువగా వాడడంలో గల కారణం?

జ. పాలీఅన్‌శాచ్యురేటెడ్ ఫాటీ ఆమ్లాల వల్ల హృద్రోగాలు కలిగే అవకాశం తక్కువ

18. సూక్ష్మజీవి నాశకంగా ఉపయోగించే నూనె?

జ. వేపనూనె

19. లావెండర్, నిమ్మ, కర్పూర తైలం నూనెలను ఏమంటారు?

జ. సువాసన నూనెలు

20. మొక్కలనుంచి వచ్చే శిలాజ ఇంధనాలు?

జ. బొగ్గు, పెట్రోలియం

21. వేపచెట్టు శాస్త్రీయనామం?

జ. అజాడిరక్ట ఇండికా

22. టేకు శాస్త్రీయనామం?

జ. టెక్టోనియా గ్రాండిస్

23. డాల్‌బర్జియా లాటిఫోలియా శాస్త్రీయనామం ఉన్న చెట్లు?

జ. ఇండియన్ రోజ్‌వుడ్

24. షోరియా రొబస్టా శాస్త్రీయనామంగల చెట్టు?

జ. సాలుచెట్టు

25. ప్రపంచంలో అతిపురాతనమైన, చౌక అయిన నార?

జ. పత్తి

26. పత్తి ఏజాతికి చెందిన మొక్క?

జ. గాసిపియం

27. హైబిస్కస్ కెనబినస్ అనే పేరుగల మొక్క?

జ. గోగు మొక్క

28. జనపనార ఏ మొక్కనుంచి లభిస్తుంది.

జ. క్రొటలేరియా జంషియా

29. కొబ్బరి చెట్టు శాస్త్రీయనామం?

జ. కోకాన్ న్యూసిఫిరా

30. ఫలాలనుంచి వచ్చే నార మొక్కకు ఉదాహరణ?

జ. కొబ్బరిచెట్టు

31. మలేరియా వ్యాధికి ఔషధంగా ఉపయోగించేది?

జ. క్వినైన్

32. డిజిటాలిన్ ఔషధాలను ఏవ్యాధి చికిత్సకు ఉపయోగిస్తారు?

జ. గుండెజబ్బులకు

33. పాయిసన్‌నట్ పేరుగల మొక్కలో లభించే ఔషదం?

జ. బ్రూసిన్

34. జీర్ణాశయ నరాల సంబంధ వ్యాధులు నయంచేయడానికి ఉపయోగించే ఔషధం?

జ. నక్స్‌వామిక(బ్రూసిన్)

35. నల్లమందు శాస్త్రీయనామం?

జ. పపావర్ సోమ్నిఫిరమ్

36. మార్ఫిన్ ఔషధం దేనినుంచి లభిస్తుంది?

జ. నల్లమందు మొక్క నుంచి

37. థార్న్ ఏపిల్ మొక్కనుంచి తీసిన ఔషధం స్ట్రైయోనియా ఏ వ్యాధుల నివారణకు తోడ్పడుతుంది?

జ. ఛాతి, చర్మవ్యాధులు

38. తులసిమొక్క శాస్త్రీయనామం?

జ. ఆసిమమ్ సాన్క్టమ్

39. వేరుశనగ నూనె శాస్త్రీయనామం?

జ. అరాకిస్ హైపొజియా

40. బ్రాసికా రకం మొక్కలు?

జ. ఆవమొక్క

41. హిలిమాంథస్ ఎన్యూవస్ శాస్త్రీయనామం ఉన్న మొక్క?

జ. సన్‌ఫ్లవర్

42. నిసామమ్ ఇండికమ్ అంటే?

జ. నువ్వులు

43. చెవిపోటుకు ఉపయోగించే ఔషధం?

జ. కేంపర్

వన్యజాతి, సాగు మొక్కలు

44. మానవుని రక్షణలేకుండా తమంతట తామే పెరిగే మొక్కలు?

జ. వన్యజాతి మొక్కలు

45. ప్రతి ఏడాదీ ఓ నియమిత కాలంలో విత్తనాలు జల్లి, సాగు చేసి పెంచే మొక్కలు?

జ. సాగు మొక్కలు

46. వరి ఏ జాతికి చెందిన మొక్క?

జ. ఒరైజా జాతి

47. ఆసియాదేశపు వరి ఏరకానికి చెందినది?

జ. ఒరైజా సట్టైవా

48. వరిమొక్కలపై పరిశోధన కేంద్రం మనదేశంలో ఏ ప్రాంతంలో ఉంది?

జ. కటక్‌లోని ఇండియన్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్

49. ఇప్పుడు సాగులో ఉన్న మొక్కల్లో ఉన్న మంచి లక్షణం ?

జ. నిలువ నీటిలో మొలవగల శక్తి

50. వన్యజాతి వరిమొక్కల సంఖ్య?

జ. 18